క్లుప్తంగా

గౌడహక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా నాగయ్యగౌడ్

మద్దిరాల : గౌడ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా కుంటపల్లి గ్రామానికి చెందిన గుండ్ల నాగయ్యగౌడ్‌ను ఆదివారం మోతె మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య, గౌడహక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారుడు ఆకుల ఉప్పలయ్య, తాళ్లపెల్లి యాదగిరి, మద్దెల వెంకన్న, మోడెం వెంకన్న పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఆమె కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డిలు వేర్వేరుగా పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుర్రం అమృతారెడ్డి, కొండమీది గోవిందరావు, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, స్వామి నాయుడు, యాట ఉపేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టీచర్లకు సన్మానం

తిరుమలగిరి : గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సన్మానించనున్నట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి శాసన సభ్యుడు గాదరి కిషోర్ కుమార్ హాజరవుతారని తెలిపారు.

ఆర్డీఆర్‌కు శుభాకాంక్షలు

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా నియమితులైన మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆదివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, దిర్శనపు యాదయ్య, సర్పంచ్ బాబు ఉన్నారు.

ఆలయ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

చివ్వెంల : బీబీగూడెంలో ఆదివారం గంగాదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. శ్రీ క్రిష్టాయాదవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భిక్షం, క్రిష్ణయ్య, భాస్కర్, మారయ్య, నాగరాజు, వెంకన్న, శివ, సైదులు, నాగరాజు, శ్రీకాంత్, రవి, లింగస్వామి, జాని పాల్గొన్నారు.

మూకుమ్మడి రాజీనామా

మద్దిరాల : ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాలైన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఏ సంక్షేమం అందడంలేదనే ఆవేదనతో ఆదివారం మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ మూకుమ్మడిగా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నేడు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌కేవీ సంఘంలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామనర్సయ్య, నాగన్న, యాదగిరి, మధు, యాకన్న, మహేష్, రాములు, వెంకన్న, జాఫర్, రమేష్, మురళి పాల్గొన్నారు.

పోరాటయోధుల ఆశయాలు కొనసాగిద్దాం

పెన్‌పహాడ్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయాలను కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అనంతారం, దోసపహాడ్, అనాజిపురం, అన్నారం, నారాయణగూడెం, పొట్లపహాడ్ గ్రామాల్లో అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించారు. అనంతారం గ్రామం నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు, గుంజా వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మి, లింగయ్య, గుర్రం గోపాల్‌రెడ్డి, రాములు, పీరయ్య, సోమయ్య పాల్గొన్నారు.



చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చాకలి ఐలమ్మకు నివాళులు



భానుపురి : గ్రంథాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్



తుంగతుర్తిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భానుపురి : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని కేంద్ర శాఖ గ్రంథాలయంలో ఆమె చిత్రపటానికి ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ నివాళుర్పించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు శ్యాంసుందర్‌రెడ్డి, రంగారావు పాల్గొన్నారు.

ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో..

కుడకుడ రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రొఫెసర్ పున్నయ్య, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దామెర శ్రీనివాస్, రజక ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్, నాయకులు ఉపేందర్, లింగయ్య, భిక్షం, సైదులు, సత్యం, దేవయ్య, శ్రీను, వెంకన్న, రాములు, నాగయ్య, జీవన్ ప్రసాద్, దయారత్నం, రజనీకాంత్, రమాకాంత్, ఏకలక్ష్మి, శ్రీశైలం, పద్మ, సంధ్య పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పీఓడబ్ల్యూ నాయకులు పద్మ, వెంకటమ్మ, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో....

సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జిల్లపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

అర్వపల్లి : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం అర్వపల్లిలో ఐలమ్మ చిత్రపటానికి ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దనర్సయ్య, సుధీర్ పాల్గొన్నారు.

బహుజనుల చైతన్యానికి ప్రతీక..

తుంగతుర్తి : తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీక చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గ్రంథాలయంలో చైర్మన్ గోపగాని రమేష్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు, శ్రీనివాస్, సంతోష్, జలేందర్, నారాయణ, వెంకటనారాయణ, భాస్కర్, రవికుమార్, పరమేష్, వెంకటేష్, రజక సంఘం నాయకులు పూసపెల్లి శ్రీనివాస్, అక్కెనపల్లి రాములు, నరేష్, అంజయ్య, నర్సయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న అన్నారు. ఐలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు మైలారపు ఉప్పలయ్య, వీరమల్ల నర్సయ్య, భోనగిరి లింగయ్య, మేడిపల్లి అశోక్, నెల్లుట్ల మహేష్, తన్నీరు శ్రీరాములు, చీరంజీవి, ఐతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పల్లా సుదర్శన్, ఓరుగంటి అంతయ్య, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, బోనాల వెంకన్న, ముత్తయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



నూతనకల్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



తుంగతుర్తిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పేదల సొంతింటి కల సాకారం



యర్కారంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అందజేస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేటరూరల్: పేదల సొంతింటి కల సాకారం చేసిన మహానుభావుడు కేసీఆర్ అని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని యర్కారం గ్రామంలో గృహలక్ష్మి లబ్ధిదారుల నూతన గృహాలకు శంకుస్థాపన చేశారు. గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనేదే కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. తెలంగాణలో సంపద పెంచి, పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వీ, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, మామిడి కిరణ్, బొడ్డు కిరణ్ యాదవ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



తిరుమలగిరిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



అర్వపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరిలో మామిడాలకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెడిదె కరుణాకర్, మార్కెట్ డైరెక్టర్ యాకూబ్‌నాయక్, మహేష్, వెంకన్న, యాకూబ్, శ్రీను, లింగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మిద్దె నితిన్, కొమ్ము సతీష్, తుంగతుర్తి వీరాచారి ఆదివారం తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గోసుల విజయ్‌కుమార్, కోనేటి రంగయ్య, కాటబత్తిని లక్ష్మీనర్సు, సంద్ర యాదయ్య, బిక్కినేటి సైదులు, పాల్వాయి శివ, సోమలింగయ్య పాల్గొన్నారు.

వైభవంగా దండు మైసమ్మతల్లి బోనాలు



నెమ్మికల్‌లో బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు



అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ వద్ద వరంగల్ – సూర్యాపేట రహదారిపై నూతనంగా నిర్మించిన ఆలయంలో దండు మైసమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు బోనాలు సమర్పించారు. గ్రామస్తులు, మహిళలు బోనాలు ఎత్తుకుని ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దండు మైసమ్మ అమ్మవారిని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిలు వేర్వేరుగా దర్శించుకుని పూజలు చేశారు. వీరి వెంట ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు

అనంతారంలో ముత్యాలమ్మ బోనాలు

పెన్‌పహాడ్ : అనంతారంలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలతో ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, కట్ల నాగార్జున, దంతాల వెంకన్న, చిట్టెపు నారాయణరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుని పూజలు చేస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



పెన్‌పహాడ్ : అనంతారంలో ముత్యాలమ్మకు బోనాలు ఎత్తుకెళ్తున్న మహిళలు

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తులు



తిరుమలగిరి : హైదరాబాద్‌లో దరఖాస్తు చేస్తున్న కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల బంగారుస్వామి, హన్మంతు, కడియం సోమన్న, కూరాకుల వెంకన్న, రాజు, రాము యాదవ్, నర్సింగ్, మహేష్, శంకర్, రమేష్, వెంకన్న, మహేందర్, సాగర్, సంజీవరెడ్డి, ఎల్లయ్య, ఎం.యాదగిరి, సోమయ్య, ధీన్‌దయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకట్‌రెడ్డి, ఎస్సీ మోర్చా ఇన్‌చార్జ్ కళ్యాణ్‌చందర్ పాల్గొన్నారు.

నాగారం : బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ కార్యాలయంలో ఆదివారం తన దరఖాస్తును అందించారు. ఆమెతో పాటు బీజేపీ నాయకులు శ్రీపాల్‌రెడ్డి, కన్నెబోయిన రాముయాదవ్, ఝాన్సీరెడ్డి, పేరాల సోమయ్య, పేరాల ప్రవీణ్, చందన్, కన్నెబోయిన రాములు, కొత్తోజు ఎల్లాచారి, బొట్టు సైదులు, పేరాల భాష, బొల్లెద్ల సురేష్, బొట్టు సురేష్, కర్నాటి అంజయ్య, కన్నెబోయిన అనిల్ తదితరులు ఉన్నారు.

కోదాడ నియోజకవర్గానికి..

కోదాడ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కన్నెబోయిన రాముయాదవ్ ఆదివారం దరఖాస్తు చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించినట్లు తెలిపారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు శర్మ, పేరాల సోమయ్య, కన్నెబోయిన రాములు, ఝాన్సీరెడ్డి, బొట్టు సురేష్, అంజయ్య, బొల్లెద్ల సురేష్, భాష ఉన్నారు.



హైదరాబాద్‌లో కోదాడ అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేస్తున్న కన్నెబోయిన రాముయాదవ్



హైదరాబాద్‌లో తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి దరఖాస్తు చేస్తున్న పేరాల పూలమ్మ

పేదలకు నిరంతర సేవలు

భానుపురి : సమాజంలోని పేదలకు, మహిళలకు, చిరు వ్యాపారులకు వాసవి క్లబ్ నిరంతరం సేవలు అందిస్తోందని వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి అన్నారు. ఆదివారం పట్టణంలోని దత్త సాయి మందిరంలో వాసవి ఎస్ఆర్ఐ క్లబ్ ప్రెసిడెంట్ పసుపర్తి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఓ నిరుపేద విద్యార్థినికి మెడికల్ కాలేజీలో ఆరు సంవత్సరాల విద్యాభ్యాసం కోసం ఆర్థికసాయం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి ఎస్ఆర్ఐ క్లబ్ ప్రెసిడెంట్ పసుపర్తి కృష్ణమూర్తి, జ్యోతి, వంగవీటి గురుమూర్తి, శ్రీనివాస్, రవీందర్, రవి, గుండా ఉపేందర్, కలకోట లక్ష్మయ్య, బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శభరినాథ్, వీరవెల్లి సతీష్, తల్లాడ శ్రీనివాసు, ప్రదీప్ పాల్గొన్నారు.

నేడు వర్ధంతి సభ

నాగారం : పసునూర్‌లో సోమవారం నిర్వహించే దుబ్బాక సంజీవరెడ్డి 25వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అణగారిన వర్గాల ప్రజల కోసం ప్రతిఘటన మార్గంలో ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి సంజీవరెడ్డి అని కొనియడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమళ్ల సంజీవ్, జాజుల సామేలు, యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, భయ్యం లింగయ్య, సైదులు, ధనుంజయ్, ముత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

కలగానే మిగిలిన సంక్షేమ పథకాలు

నూతనకల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందకుండా కలగానే మిగిలిపోతున్నాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు దేసోజు మధు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, మైనార్టీ బంధు పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించకుండా బీఆర్ఎస్‌లో ఆర్థికంగా బలపడిన వారికే ఇస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు పథకాలు అందని ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు బొలగాని రమేష్, గడ్డం శ్రీను, ఉప్పునూతల అంజయ్య, పంతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



భానుపురి : దీక్షలో కూర్చున్న నాయకులు



ఆత్మకూరులో..

భానుపురి : ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ పట్టణ ఇన్‌చార్జ్ దైద వెంకన్న, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టాల మల్లేష్, నాయకులు దాసరి వెంకన్న, పిడమర్తి శంకర్, శ్రీను, వినయ్, గురువయ్య, వెంకన్న, సంజీవ, రవి, వరుణ్, యాకయ్య, బుచ్చిబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని మాదిగ, మలకలపల్లి పవన్ మాదిగ, బొడ్డు నవీన్ మాదిగ, ములకలపల్లి రవీంద్ర మాదిగ, బొడ్డు నాగార్జున మాదిగ, లింగయ్య మాదిగ, బొడ్డు సందీప్ మాదిగ, ములకలపల్లి నరేష్ మాదిగ, యాతకుల హుస్సేన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు ప్రారంభం

అర్వపల్లి : అర్వపల్లిలోని అను కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంప్యూటర్ ద్వారా నిర్వహించే ఉచిత కంటి వైద్య పరీక్షలను ఆదివారం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ఉపసర్పంచ్ పి.ప్రభాకర్, బైరబోయిన పెద్దులు, పులిచెర్ల ప్రభు, వట్టె వెంకన్న, దావుల గోపాల్, జాహంగీర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

భానుపురి: వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వడ్డెర సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు వరికుప్పల నవీన్ అన్నారు. ఆదివారం సూర్యాపేటలో నిర్వహించిన జిల్లా యువత ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఉపేంద్ర, అలకుంట్ల బాలకృష్ణ, కొడదల రాంబాబు, యుగేందర్, గోపి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నర్సయ్య

నూతనకల్ : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా వెంకెపల్లి గ్రామానికి చెందిన మిర్యాల నర్సయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిద్దె రాజేష్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నర్సయ్యను అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ పథకాలుగా అమలు తగదు

ఆత్మకూరు(ఎస్) : దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్రూం పథకాలను బీఆర్ఎస్ పథకాలుగా అమలుచేయడం తగదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 13న సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, దేశోజు మధు, సబ్ డివిజన్ నాయకులు పోరండ్ల దశరథ, నల్లగొండ నాగయ్య, డేగల వెంకటకృష్ణ, కరీం, కంచర్ల నర్సమ్మ, బొలగని రమేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

దురాజ్‌పల్లి : తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం విగ్రహం దగ్గర ఆదివారం ప్రారంభించనున్నట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షికోత్సవాలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యుడు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పెన్‌పహాడ్ : చీదెళ్లలో శ్రీ లక్ష్మీతిరపతమ్మగోపయ్య స్వాముల ఆలయ నిర్మాణ పనులకు సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, మోదుగు నర్సిరెడ్డి, ఎడ్ల వెంకట్‌రెడ్డి, కొండమీది వెంకన్న, సంతోష్ పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ కమిటీ ఎన్నిక

అర్వపల్లి : మర్రిబాయితండా, మేడిబాయితండాలో ఆరాధ్య ఫౌండేషన్ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోతు ఫిరోజ్, ఉపాధ్యక్షుడిగా ప్రవీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఆరాధ్య ఫౌండేషన్ మండల అధ్యక్షుడు బైరబోయిన సైదులు, ఫౌండేషన్ గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయపాల్ నాయక్ కండువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌నాయక్, నాగులు, జాటోత్ రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీర హనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం: వర్ధమానుకోటకు చెందిన బొజ్జ అంజయ్య ఇటీవల మృతిచెందాడు. ఈ సందర్భంగా వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్‌లో మృతుడు అంజయ్యతో కలిసి చదువుకున్న 1994– 95 టెన్త్‌బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 60,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితుల బృందం సభ్యులు ఉడుతల కొమురెల్లి, కొత్త రవీందర్‌రెడ్డి, వేణుశాస్త్రి, వెంకటనారాయణ, బుర్ర సోమన్న, పరశురాములు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, వేణు, నాగయ్య, రాంబాబు, హరినాథ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం

అర్వపల్లి : కోడూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు గడ్డం శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడి వైద్య ఖర్చుల కోసం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి ఆదివారం రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుయ్యని బాబు, ఉపసర్పంచ్ వీరెల్లి వెంకట్‌రెడ్డి, ఎల్లబోయిన సోమయ్య, వల్లపు నాగయ్య, గడ్డం సైదులు, కోమటిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, కె.గిరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

తుంగతుర్తి : కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ఎస్‌కేవీ తుంగతుర్తి నియోజకవర్గ బాధ్యుడు గొడిచెర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం వెలుగుపల్లిలో బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కలిగి ఉండాలని, వ్యాలిడిటీ పూర్తయిన వారు రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు. అసంఘటితరంగ కార్మిక డ్రైవర్లు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 1న జరిగే కార్మిక ఆత్మీయ సమావేశానికి అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి కవిత, రాములు, పరమేష్, సోమేష్, బొంకూరి శీను, సైదులు, వెంకటనర్సు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.